30-10-73
304205

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

మూలాంధ్ర
సోమవారం
29-10-'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటాలు 60
సంచిక 201
పుటలు 4 వెల 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

చలనచిత్ర
త్వరపడండి!
మేనేజరు, చలనచిత్ర
P.B. No. 4, విజయవాడ-520002.

ఆరోగ్యకరమైన పునరుత్పత్తికొరకు
ఆయుస్సు పరిమళించు
సాధన
శుక్రసంజీవన్
మెత్తని తెల్లటి పొడి
బాగా పనిచేయును
వివరాలకు
రాయండి
సాధన ఫార్మసీ
కోఠి
హైదరాబాద్-45

ప్రత్యేక రాష్ట్రసాధనకై జనవరి ఒకటినుండీ సత్యాగ్రహ పోరాటం:

బెజ్నెవ్ చే భారత్ పొగడ్త

మాస్కో, అక్టోబరు 28 : దేశీయ అంతర్జాతీయ విధానాలలో అభ్యుదయ లక్ష్యాల మధ్య సమన్వయ కృషి, సమైక్యత సాధించడంలో భారతదేశం పాత్రను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజ్నెవ్ మొన్నరాత్రి ప్రత్యేకించి పేర్కొన్నారు.

"స్థిరమైన శాంతి విధానంతో అంతరంగిక సమస్యలను ప్రజాస్వామ్య మార్గాల ద్వారా పరిష్కరించడంలో భారతదేశం మక్కువని ఉదాహరణగా" ఆయన పేర్కొన్నారు.

"ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిందిగా కోరుతూ, తన అంతరంగిక సమస్యల పరిష్కారానికి తగు అనుకూల వాతావరణాన్ని భారత్ సృష్టిస్తుంది. దేశంలోని సాంఘిక, ఆర్థిక సమస్యలను నెమ్మదిగా పరిష్కరించుకుంటూ, తమ శాంతియుత విదేశాంగ విధానాన్ని భారతీయులు తగు విధంగా బలపరచుకుంటున్నారని" ఆయన అన్నారు.

క్రెమ్లిన్ భవనంలో శాంతి శక్తుల సమావేశం సందర్భంగా ఆయన రెండున్నర గంట ప్రసంగంలో మొన్న భారతదేశాన్ని గురించి ఈవిధమైన ప్రస్తావన చేసినప్పుడు 114 దేశాల నుండి వచ్చి పాల్గొంటున్న 3000 మంది ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

జై ఆంధ్ర ఫ్రంట్ పిలుపు

విజయవాడ, అక్టోబరు 28: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ఒక్కటే ప్రస్తుత సమస్యకు పరిష్కారమనీ, ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించేవరకు ప్రజలు విశ్రమించరాదనీ, లక్ష్య సాధన కోసం 1974 జనవరి ఒకటవ తేదీ నుంచి ముమ్మరంగా సత్యాగ్రహాలు ప్రారంభించాలని పేర్కొంటూ నేటి ఉదయం ఇక్కడ కృష్ణాజిల్లా రైస్‌మిల్లర్ల హాలులో జరిగిన జై ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ మహాసభకు చెందిన ప్రతినిధుల సభ ఏకగ్రీవముగా తీర్మానించింది.

ప్రతినిధులసభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు. ఆంధ్రలో వివిధ ప్రాంతాలనుంచి దాదాపు 1200 మంది ప్రతినిధులు హాజరైనారు. వీరిలోచాలామంది మహిళలుకూడా వున్నారు. పలుప్రాంతాల నుంచి ప్రత్యేకమైన బస్సులలో కూడా ప్రతినిధులు వచ్చారు.

నేడు ప్రతినిధుల సభలో నివేదించబడిన తీర్మానాలలో అధికభాగం నిన్నరాత్రి విషయ నిర్ణయ సభవారు ఆమోదించినవే. వీటికి తోడు మరి కొన్ని తీర్మానాలుకూడా నేడు ప్రతినిధుల సభలో ఆమోదించడం జరిగింది. తీర్మానాలపై జరిగిన చర్చలో పాల్గొన్న మహిళా ప్రతినిధులు "ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని తుడిచి పెట్టేవరకు ఆంధ్రమహిళా లోకం నిద్రపోదు" అని ఉద్గంగంతో సభికుల హర్షధ్వానాల మధ్య శపథం చేశారు.

సత్యాగ్రహ కార్యక్రమానికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ మంకర సత్యనారాయణ ప్రతిపాదించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సాధన కోసం 1974 జనవరి 1వ తేదీ నుంచి ముమ్మరంగా సత్యాగ్రహాలు ప్రారంభించాలని నిర్ణయం జరిగిందని ప్రజలకు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని ఇవ్వలేకపోయినట్లయితే ఈ మహాసభ నిర్వహణకు అర్థంలేదు అని శ్రీ తుమ్మల చౌదరి అన్నారు.

శ్రీ తుమ్మల చౌదరి తీర్మానాన్ని బలపరుస్తూ ఉద్యమ నిర్వహణలో ఇదివరకు జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఈ సారి సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వైద్య విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టరు గోపాలరావు మాట్లాడుతూ ఆరునూత్రాల పథకాన్ని విద్యార్థులు ఆమోదించటం లేదన్నారు. ఉద్యమంకోసం రెండు నెలలు ఆగడం వ్యర్థమని డిశంబరు నుంచే సత్యాగ్రహాన్ని ప్రారంభించాలనిఆయన కాక్షి చెప్పారు.

సభాధ్యక్షుడు శ్రీ తెన్నేటి రిస్థితిని వివరించిన తరువాత శ్రీ గోపాలరావు తమ తీర్మానాన్ని విరమించుకున్నారు. జనవరి 1 నుంచి ప్రారంభించటానికి సంసిద్ధతను వెలిబుచ్చారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఎవరూ విడ నాడ లేదని ఆయన అన్నారు.

శ్రీమతి పి. సుశీలమ్మ మాట్లాడుతూ ఉప ఎన్నికలలోను, మునిసిపలు ఎన్నికలలోను ఇందిరా కాంగ్రెసును తుడిచిపెట్టాలన్నారు.

శ్రీ వడ్డె రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యమం ప్రారంభిస్తే, వారికి అండగా వుండి ప్రాణాలు ఇవ్వడానికైనా తాము సిద్ధమన్నారు.

శ్రీమతి ముళ్లపూడి కామేశ్వరమ్మ మాట్లాడుతూ ఎన్. జి. ఓ. లు ఉద్యోగాలకు వెడుతున్నప్పటికీ, వారి భార్యలు ఉద్యమంలో పాల్గొనటానికి సిద్ధంగా వుండాలన్నారు. ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని కూ ద్రోసేవరకు ఆంధ్ర మహిళలందరు నిదుర పోరాదని, ఆంధ్ర, తెలంగాణా, విభజన జరిగినప్పుడే మహిళాలోకం నిద్రపోతుందని ప్రకటించారు.

ఢిల్లీ ఒప్పందం: పాకిస్తాన్‌తో చర్చలు

డక్కా, అక్టోబరు 28 : ఢిల్లీ ఒప్పందం క్రింద బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీలను తిరిగి పంపటాన్ని త్వరితం చేసే విషయాన్ని గురించి భారత్, పాక్ ప్రభుత్వంలో మంతనాలు జరుపగలమని.

మూడు విధాల మార్పిడికి సంబంధించిన ఢిల్లీ ఒప్పందం ఆమలును సమీక్షించే నిమిత్తం జరిగిన భారత్—బంగ్లాదేశ్ ప్రతినిధి బృందాల రెండురోజుల సమావేశం అనంతరం భారత బృందం నాయకుడు శ్రీ ఎ. ఎన్. చిబ్ ఈ విషయం వెల్లడించారు.

అక్టోబర్ 21 వ తేదీ వరకూ పాకిస్తాన్ నుండి 17785 మంది బెంగాలీలు బంగ్లాదేశ్‌కు తిరిగిరాగా, బంగ్లాదేశ్ నుండి 7286 పాకిస్తానీలు మాత్రమే తిరిగి వెళ్ళారు. బంగ్లాదేశ్‌లోని పాకిస్తానీల జాబితాను ఆమోదించటంలో పాక్ ప్రభుత్వం చేస్తున్న జాప్యమే యిందుకు ముఖ్యకారణం.

అయితే పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇస్లామాబాద్‌లో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఉంటూ పాక్ జాతీయులం అని చెప్పుకుంటున్న 21 వేల మంది జాబితాను పాక్ ప్రభుత్వం ఆమోదించిందని అన్నారు. బంగ్లాదేశ్‌లోని బెంగాలీలు కావిరారిని పాకిస్తాన్‌కు తిరిగి పంపటంలో పాక్ ప్రభుత్వం ఆటంకాలు కలిగిస్తున్నదని ఢిల్లీ, ఢక్కాలనుండి వెలువడిన వార్తలను ఆయన ఖండించారు. ఈ నెలాఖరుకు బంగ్లాదేశ్‌లోని బెంగాలీలు కావిరారు వదివేలమంది పాకిస్తాన్‌కు తిరిగి రాగలరనీ, వారి బదిలీ విషయంలో పాకిస్తాన్ ఎలాంటి నిర్బంధాలూ విధించ లేదని ఆయన అన్నారు.

పాక్ యుద్ధ ఖైదీలకు సంబంధించి నవంబర్‌లో ఎంతమందిని తిరిగి పంపేదీ వివరించే కార్యక్రమం యింతవరకూ భారత్ నుండి తమకు అందిలేదని అయితే పాకిస్తాన్ మాత్రం - వచ్చేనెలలో 40 వేల మంది బెంగాలీలను బంగ్లాదేశ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నదని ఆయన అన్నారు.

5 వ ప్రణాళిక లక్ష్యసాధనకు డబ్బు ఇబ్బంది ఉండదు: శ్రీమతి గాంధీ

కోజికోడ్, అక్టోబరు 28: పదవ ప్రణాళికా లక్ష్యాన్ని సాధించేందుకు ద్రవ్యాధారాల విషయమై యిబ్బంది ఏమీ వుండదని, పదవ ప్రణాళిక దృక్పథం నిరాశ జనకంగా ఏమీలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

నేడిక్కడ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, పదవ ప్రణాళికకు ఆవరోధం కలిగించే కొన్ని ప్రమాదాలను గురించి ఆమె దేశాన్ని హెచ్చరించింది. కార్మికులఅలజడిని ప్రస్తావించి, రైళ్ళ నడవకపోతే, పరిశ్రమలు పనిచేయకపోతే యావత్ కార్యక్రమం దెబ్బతింటుం దన్నారు. రైల్వే ఉద్యోగులు యిటీవల చేసిన సమ్మెల వలన కేరళకు ఆహార ధాన్యాల రవాణా, యితర ప్రాంతాలకుబొగ్గు తదితర ముఖ్యావసర సరకుల రవాణా దెబ్బ తిన్నాయని, యిందువలన అభివృద్ధి కార్యకలాపాలు కూడా దెబ్బతిన్నాయని ప్రధాని అన్నారు.

ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నందున, బయటినుండి సహాయము కొరవడినందున "ప్రణాళికా విరామ" మనేది హాస్యాస్పదమని, ప్రణాళిక అనేది ఆగని పద్ధతి అని శ్రీమతి గాంధి అన్నారు.

రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల కొరత వలన అధికాహారోత్పత్తి కార్యక్రమం కొంత వరకు దెబ్బ తిన్నదని ప్రధాని అంగీకరించారు. అయితే యిది అధిగమించరాని సమస్యేమీ కాదన్నారు. రసాయనిక ఎరువులకోసం చూడటానికి బదులు సహజమైన ఎరువులు కాలువలు వాడాలని, తెగుళ్లను అరికట్టేందుకు సహజమైన పాత పద్ధతులను అనుసరించేందుకు ప్రయత్నించాలని ఆమె సూచించారు.

డి. ఎమ్. కె. కోర్కెపట్ల అనుమానాలు

కోజికోడ్, అక్టోబరు 28: రాష్ట్రాలకు స్వయంపాలనాధికారం కావాలని ద్రావిడ మున్నేట్రకజగం చేస్తున్న వాదనపట్ల అనుమానాలు ఉండడానికి కారణం, దేశంనుంచి తమిళనాడు విడిపోవాలని ఉద్యమం నడుపుతున్న ద్రావిడకజగంతో ఆ పార్టీకి సన్నిహిత మయిన బంధాలు ఉండడమేనని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

కొందరు తమిళనాడు మంత్రులు, డి. ఎం. కె. నాయకులు కూడా డి. కె. సమావేశాలలో పాల్గొంటున్నారని, అయితే వారు కూడా ఈ విడిపోయే ఉద్యమాన్ని బలపరుస్తున్నారో లేదో తమకు విశదంగా తెలియదని శ్రీమతి గాంధి అన్నారు.

ఇంతకూ డి. ఎం. కె. స్వయంపాలనాధికారం కోర్కె డి. కె. వారి వేర్పాటు కోర్కెకు సైముసుగు మాత్రమేనని తాము చెప్పదలచలేదని, కొద్ది సంవత్సరాల క్రితం డి. ఎం. కె. కూడా ఈ వేర్పాటునే కోరిందని, ఆ పిదపనే వారు ఆ ధోరణి మానుకున్నారని వివరించారు.

డి.కె. కార్యకలాపాలు దృష్ట్యా ఆ పార్టీపై నిషేధం ఎందుకు విధించకూడదు? అని ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఆ పార్టీకి అంత బలం వున్నదా? అని ఆశ్చర్యం వెల్లడించారు.

కమ్యూనిస్టుపార్టీతో కాంగ్రెసు పార్టీ పొత్తును డి. ఎం. కె.—డి. కె. మధ్య సంబంధాలతో పోల్చడం భావ్యంకాదని శ్రీమతి గాంధి చెప్పారు.

40 శాతం మిల్లు లెవీ

శాసన సభ్యుని సూచన

హైదరాబాద్, అక్టోబరు 28 : గవర్నరు నరసింహారు శ్రీ వి. వి. రావుకు సమర్పించిన ఒక విజ్ఞప్తిలో కనీసం 40 శాతం మిల్లు లెవీ విధించాలని ఇనుగాం శాసన సభ్యుడు శ్రీ శాపని నారాయణ మాచించారు.

ఆహార ధాన్యాల సేకరణకు ప్రభుత్వం పూర్తిగా భారత ఆహారసంస్థపైన మాత్రం ఆధారపడకూడదని ఆయన అన్నారు. ఏ మిగులు జిల్లానుండి అయినా తమకు కావలసిన సరుకును బహిరంగ మార్కెట్‌తో కొనుక్కునే స్వేచ్ఛ మార్కెటింగ్ సొసైటీలు అన్నిటికీ యివ్వాలని, తమ వ్యక్తిగత ఏజన్సీలద్వారా, చౌక దుకాణాలద్వారా వాడకందారుకు సప్లయి చేయవిచ్చాలని ఆయన చెప్పారు.

నకాలలో తగినన్ని ఆహార ధాన్యాల సప్లయికీ, ధరల పెరుగుదలను అరికట్టడానికీ ఇక్కడ మార్కెటింగ్ మరియు ఆయన ప్రభుత్వానికి సూచించారు.

ఉత్పత్తిదార్ల లెవీవల్ల అధికార్లలో అవినీతియేగాక సిబ్బందిపై అధికంగా వ్యయం, పరుకు కొరత ఏర్పడిందని పాక్షిక కంట్రోలు అనుభవాలను వివరించేసాక్షి ఆయన చెప్పారు.

భద్రతామండలి సమావేశం వాయిదా

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 28: మధ్యప్రాచ్యంలో 7వేల సైనిక సిబ్బందితోసమితి అవసర బలాన్ని నెలకొల్పటానికి ఆమోదించిన అనంతరం భద్రతా మండలి సమావేశంరాత్రి 1—48 జి. ఎం. టి.— భారత కాలమానం ఆదివారం ఉదయం 7—18లకు వాయిదా పడింది.

సమితి బలం మొదట ఆరుమాసాలకాలానికి నిర్దేశించబడింది.

మండలి అధ్యక్షుడు సర్ లారెన్స్‌మెకిన్టైర్ మాట్లాడుతూ సమావేశం వాయిదా పడినప్పటికీ, మధ్యప్రాచ్య పరిస్థితిని మండలి గమనిస్తూ ఎప్పుడు అవసరమైతే అప్పుడు సమావేశం కావటానికి సంసిద్ధంగా వుంటుందని అన్నారు.

సమితి సేన కింద ఆరుమాసాలకు రు. 3 కోట్ల డాలర్లు— రు. 21.9 కోట్లు— ఖర్చు అవుతుందని అంచనావేయబడుతున్నది.

తెలంగాణా ఎన్.జి.వో.ల నిరసన దినం

హైదరాబాద్, అక్టోబరు 28: 1956 నవంబర్ 1 నుండి తెలంగాణా ఉద్యోగులకు, యువకులకు చెప్పరానంతగా దుఃఖాన్ని తెచ్చిపెట్టిన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసనను వెల్లడిస్తూ తెలంగాణా ఎన్. జి. వో. లు నవంబరు 1 న "నిరసన దినం" జరుపుతారు.

తెలంగాణా ఎన్. జి. వో. లు తాలూకా, జిల్లా, నగర స్థాయిలలో ఆ రోజున సమావేశాలు జరుపుతారు. ఆరు సూత్రాల పథకం క్రింద ముల్కీ నిబంధనలను రద్దు చేసినందుకు నిరసనగా, వారు యితర కార్యక్రమాలను నిషేధిస్తారు.

హైదరాబాద్, అక్టోబరు 28: ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నవంబరు 6 న విమానంలో యిక్కడినుండి బొంబాయి వెళ్లుతారు.

మధ్యప్రాచ్యంలో యుద్ధ విరమణను గురించి ఇస్రాయిల్, ఈజిప్టు ఉన్నతాధికారుల చర్చలు

టెల్‌అవీవ్, అక్టోబరు 29: మధ్యప్రాచ్యంలో యుద్ధ విరమణకు సంబంధించిన వివిధ విషయాలను చర్చించే నిమిత్తం ఇస్రాయిల్, ఈజిప్టు ఉన్నతాధికారులు నేడు సమావేశమైనారని ఇస్రాయిల్ ప్రతినిధి ఒకరు యిక్కడ ప్రకటించారు. ఈ ఉభయ దేశాలమధ్య ముఖాముఖి చర్చలు జరగటం 17 సంవత్సరాలలో యిదే ప్రథమం. సూయజ్ తూర్పు గట్టు వెంట 101 వ కిలోమీటరువద్ద రాత్రి 1—30 కి భారత కాలమానం ఆదివారం ఉదయం 5—00 గంటలకు జరిగిందని యీ ప్రతినిధి చెప్పారు.

యుద్ధ విరమణ హద్దులను గురించి, సూయజ్ తూర్పు గట్టు వెంట ముట్టడిలోవున్న ఈజిప్టు తృతీయ సైన్యానికి సరఫరాలకు గురించి యీ అధికారులు చర్చలు జరిపినట్లు ఇస్రాయిల్ ప్రతినిధి తెలియజేశారు.

ఆ ప్రాంతంలోని సమితి యుద్ధ విరమణ పరిశీలకుల ఆధ్వర్యంలో యీ సమావేశం ఏర్పాటు చేయబడినదని ఆయన చెప్పారు.

సమితి బలానికి చెందిన డ్రైవర్లతో 100 వన్నలు ట్రక్కులు తన ఆదీనంలోని భూభాగంగుండా పోరాటానికి ఇస్రాయిల్ అంగీకరించింది.

సమితి డ్రైవర్లు ఆ ప్రదేశానికి యింకా చేరుకొననందువల్ల ట్రక్కులు, ఇస్రాయిల్ ఆదీనంలోని భూభాగంలో యింకా ప్రవేశించ లేదు.

ఇంకొక వరుస చర్చలు జరుపడానికి గూడా అంగీకారం కుదిరిందిగాని, తేదీ నిర్ణయం కాలేదు.

ఈ సమావేశం సూయజు నగరానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో జరిగింది. సూయజు నగరాన్ని ఇస్రాయిల్ బలాలు పూర్తిగా ముట్టడించి వున్నాయి.

ఈ సమావేశంలో పాల్గొన్న ఈజిప్టు, ఇస్రాయిల్ ప్రతినిధి వర్గాలకు జనరల్ హెూదాగల అధికారి నాయకత్వం వహించారని టెల్ అవీవ్ వార్తాపత్రిక 'యెడియోత్ అహరనోత్' తరువాత వెల్లడించింది.

ఇస్రాయిల్ ప్రతినిధి వర్గానికి ఉప పదాతి బలాధిపతి జనరల్ అహరన్ యరీవ్ నాయకత్వం వహించారని యీ పత్రిక పేర్కొన్నది.

ఈజిప్టు ప్రతినిధి వర్గానికి రెండు నక్షత్రాల హెూదాగల జనరల్ నాయకత్వం వహించినట్లు యీ పత్రిక పేర్కొన్నది. కాని, జనరల్ పేరును ఉదహరించలేదు.

సమావేశంకోసం ఒక డేరా వేయబడిందనీ, ఒక టేబుల్ చుట్టూ ఆసీనులై మాట్లాడుకుంటున్న ప్రతినిధి వర్గాలసంఖ్యల కందరికీ కూల్ డ్రింక్స్ యివ్వబడ్డాయనీ టెల్ అవీవ్ పత్రిక వెల్లడించింది.

చిక్కుపడ్డ ఈజిప్టు దళాలకు సరఫరాలు

ఇస్రాయిల్ ఈజిప్ట్ సైనిక అధికార్ల మధ్య అంగీకారం

జెరూసలెం, అక్టోబరు 28: ఇస్రాయిల్ దళాలచే పరిష్కృతమైన మూడవ ఈజిప్ట్ సైనికదళానికి ఆహారం, మంచినీరు చేరవేసే అరబ్ సహాయదళాలను అనుమతించాలని నిన్న జరిగిన ఈజిప్ట్ ఇస్రాయిల్ సైనికాధికార సమావేశం అంగీకరించింది.

ఇస్రాయిల్ దళాల ముట్టడిలో గల సూయజ్ పట్టణానికి కూడా ఆహారపు సరఫరాలు అనుమతించటానికి ఉభయ దేశాల అధికార్లు అంగీకరించారు.

సరఫరాలు తీసుకువెళ్లే అరబ్ ట్రకులాలు నిన్ననే బయలుదేరాయని జెరూసలెంపోస్ట్ ప్రకటించింది.

ఈ సైనికాధికార్ల సమావేశాన్ని ఆదిలో ఇస్రాయిల్ ప్రతిపాదించిందనీ, అమెరికా ప్రతిపాదించిందనీ, అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

ఇదిలా వుండగా సిరియా ఈజిప్టురంగాలలో నిన్న ఒక్క తూటా అయినా పేలలేదనీ, ప్రస్తుత యుద్ధం ఆరంభమైన నాటినుండీ అసలు కాల్పులు జరుగనిది నిన్ననేనని టెల్ అవీవ్‌లోని ఇస్రాయిల్ సైనిక ప్రతినిధి అన్నారు.

ఉభయ రంగాలలోనూ సమితి పరిశీలకుల శిబిరాలు ఏర్పాటుకు సన్నాహాలు పూర్తి అయినాయని కూడ ఆయన వెల్లడించారు.

ఇరాకీ బలాల ఉపసంహరణప్రారంభం

బీరూట్, అక్టోబరు 28: సిరియా రంగంలో ఇస్రాయిల్‌తో పోరాడిన ఇరాకీ సైనిక దళాల ఉపసంహరణ ప్రారంభమైందని అల్‌నహార్ వార్తా పత్రిక నేడు ప్రకటించింది.

మధ్యప్రాచ్య యుద్ధ విరమణను సిరియా ఆమోదించటంతో, సిరియా రంగం నుంచి తన సైన్యాలను ఉపసంహరించాలనే ఇరాకీ ప్రభుత్వ నిర్ణయం ముడివడివున్నదని యీ పత్రిక తెలిపింది.

టర్కీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆదేశం

అంకారా, అక్టోబరు 28: టర్కీ అధ్యక్షులు ఫారీ కొరుటర్క్ రిపబ్లికన్ పీపుల్స్ పార్టీ నాయకుడు బులెంట్ ఇసెవిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

లీలారాణి హత్యకేసు:

బాబునాయుడు పేరారోపణ పత్రం దాఖలు

మదరాసు: అక్టోబరు 28: సినీనటి లీలారాణి హత్యకేసు సందర్భంగా నిన్న ఆరవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో పేరారోపణ పత్రం దాఖలయింది. ఐ. పి. సి. 302 ఆర్.డబ్ల్యు. 203 (ఖూనీ, తప్పుడు సమాచారం ఇవ్వడం) అన్న రెండు నేరాలు బాబునాయుడుపై ఆరోపించడం జరిగింది.

ఈ కేసులో సాక్షులుగా పేర్కొన్న 32 మందిలో బాబూనాయుడు సేవకుడు సుబ్బారావు, లీలారాణి తల్లి, బాబునాయుడు భార్య అయిన సత్యవతి, సావిత్రి తల్లి అయిన పెద్దయమ్మి అని పిలవబడే అచ్చయమ్మ, రాయపేట ఆసుపత్రిలో కాజువాలిటీ వైద్యాధికారి డా. ధైవ ఖిమాణి, మూడవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ వళనిస్వామి, నాల్గవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు వెంకటరామసుందరం, పోలీసు సర్జన్ డా. ఎం. ఎస్. గణపతి, ఫారెన్సిక్ పెథాలజిస్ట్ ప్రొఫెసర్ డా. కె. జానకి, రాయపేట ఆసుపత్రిలో రక్తం ఎక్కించే అధికారి డా. సుగవనం, సివిల్ సర్జన్ ఎం. కె. శ్రీనివాసన్, తమిళనాడు ఫారెన్సిక్ సైన్సు అండ్ కెమికల్ లేబరేటరీ ఫోటోగ్రాఫర్ కృష్ణమూర్తి ఉన్నారు.

పేరారోపణపత్రం దాఖలు చేసుకున్న అనంతరం మేజిస్ట్రేటు శ్రీ టి. కె. శరగోవన్ కేసును ఈ నెల 31కి వాయిదా వేశారు.

6-వ ఆర్థికసంఘం సిఫార్సులు: రాష్ట్ర ఆర్థికస్థితి మెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 28: రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించాల్సిన బుణాలను సమీకరించి వాటిని చెల్లించే వాయిదాలను ఎక్కువ చేసి రాష్ట్రాలకు కొంత విసులుబాటు కలిగిస్తూ ఆరవ ఆర్థిక సంఘం సిఫార్సుచేసింది. ఈ సంఘం తమ నివేదికను నేడు ప్రభుత్వానికి సమర్పించింది.

ఆర్థిక సంఘం అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఇతర సభ్యులు నేడు రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతిని సందర్శించి ఆయనకు తమ నివేదికను అందచేశారు. దీనిని ఇప్పుడు ప్రభుత్వం పరిశీలిస్తుంది.

తమ సిఫార్సులపలితంగా "రాష్ట్రాలు అయిదవ ప్రణాళికను ఆశాజనకమైన వాతావరణంలో ప్రారంభించగలవన్న" ఆశను శ్రీ బ్రహ్మానందరెడ్డి తదుపరి పి. టి. ఐ. కి తెలియజేశారు.

రాష్ట్రాల ఆర్థికస్థితి మెరుగుదల

5వ ప్రణాళికాకాలంలో రాష్ట్రాల ఆర్థికస్థితిని శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నియమింపబడిన ఆరవ ఆర్థిక సంఘం మెరుగుపరచినట్లు నమ్మకంగా తెలియ వచ్చింది. ఇందుకు ఫలితంగా రాష్ట్రాల బుణాల పరిష్కారాన్ని సులభతరం చేసి, కేంద్ర సహాయం క్రింద గ్రాంట్లను ఎక్కువగా ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది.

ఆరవ ఆర్థిక సంఘ నివేదిక నేటి ఉదయం రాష్ట్రపతికి సమర్పించబడనున్నది.

1974 మార్చి ఆఖరుకు రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించాల్సిన బుణాలు రు. 8000 కోట్లుగా ఉండగలవు. బుణాల క్రింద తిరిగి రాష్ట్రాలు చెల్లించాల్సినమొత్తాలను తగ్గించి, ప్రస్తుతం టిపై వేస్తోరుగా ఉన్న వడ్డీరేటును తగ్గించి ఒకేస్థాయికి తీసుకు రావాలని ఆర్థిక సంఘం సూచించినట్లు తెలియ వచ్చింది.

ఆదాయం పన్ను, కేంద్ర ఎక్సైజుసుంకాల వార్షిక పెరుగుదల మూలంగా కేంద్రం నుంచి ప్రస్తుత పంపిణీ పథకాన్ననుసరించి రాష్ట్రాలకు అధికంగా లభించగల సుమారు రు. 2000 కోటి రూపాయలతోపాటు, తమ ఆర్థిక స్థితిని రాష్ట్రాలు తగినంత మెరుగుపరచుకోవలసి ఉంటుంది.

కేంద్రానికి రాష్ట్రాల బుణాల చెల్లింపులు తగ్గిన మేరకు, రాష్ట్రాలకు కేంద్రం నుంచే ఉడ్డాన్సులు కూడా తగ్గించడం జరుగుతుంది.

ఈ ఆర్థిక సంఘం సిఫార్సులు 1974 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 1979 మార్చి 31 వరకు అయిదవ ప్రణాళికతోపాటుగా అమలు జరగనుంది ఉంటుంది.

నవంబరు 12 న ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశంలో ఈ ఆర్థిక సంఘం నివేదికతోపాటు, ప్రభుత్వ నిర్ణయాలు సభముందు ఉంచడం జరుగుతుంది.

ఇంతకు ముందు పనిచేసిన ఆర్థిక సంఘాల చరిత్రకు, ఈ ఆర్థికసంఘం వచ్చే అయిదేళ్ళ కాలంలో రాష్ట్ర ప్రణాళికేతర పెట్టుబడులలో లోటును పరిశీలించి, ప్రస్తుత రాష్ట్రాల చెల్లింపులలో చేయదగు మార్పులను సూచించమని కోరబడింది. ఆ కోరిన ప్రకారం రాష్ట్రాల ప్రణాళికేతర పెట్టుబడుల లోట్లను క్షుణ్ణంగా పరిశీలించి, వాటికి ఎంతో అవసరమైన రాహితీలను సిఫార్సు చేసింది.

సాంఘిక సేవలు, పరిపాలనా వ్యయం, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ వ్యయం వగైరా రాష్ట్రాల ఖర్చులకు ప్రమాణాలను రూపొందించి, వాటి ఆధారంగా కేంద్రం ఇవ్వాల్సిన గ్రాంట్లకు ప్రమాణాలు సిఫార్సు చేసింది.

ప్రకృతి వైపరీత్యాల నెదుర్కొన్న రాష్ట్రాలకు సహాయ కార్యక్రమాలకు ఆర్థిక సహాయానికి జాతీయ నిధి ఏర్పాటు చేయమని సూచించడం సాధ్యంకానివని అని ఆర్థిక సంఘం భావించింది. కేంద్ర, రాష్ట్రాల ఆదాయాల నుంచి కొంత శాతం ఈ నిధికి కేటాయించాలన్నది అసలు ఉద్దేశం.

ఆరు సూత్రాల పథకం ఆమోదించే నిమిత్తం నవంబర్ ఆరంభంలో రాష్ట్రకాంగ్రెస్‌వాదులసభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబరు 28:— ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదించే నిమిత్తం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయుదలచిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌వాదుల సమావేశం నవంబర్ మొదటివారంలో జరుగవచ్చునని తెలుస్తున్నది.

కాంగ్రెస్ లెజిస్లేటర్లు, ఎం. పి. లు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ సంఘాల కార్యవర్గ సభ్యులు హాజరు కాగల ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు డా. ఎస్. డి. శర్మ అధ్యక్షత వహించారు. 'మీరు ఎప్పుడు హైదరాబాద్ వెళ్తున్నారు?' అని విలేఖరులు ప్రశ్నించగా, "నేను యిప్పుడేమీ చెప్పలేను. తేదీ ఏదీ యింకా నిర్ణయం కాలేదు" అని డా. శర్మ జవాబిచ్చారు. 30 వ తేదీన ప్రధాని ఢిల్లీకి తిరిగివచ్చిన మీదట కాని తేదీ నిర్ణయం జరుగదనీ, అందువల్ల ఈ సమావేశం నవంబర్ మొదటివారంలో ఏర్పాటు చేయబడవచ్చునీ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

కాంగ్రెస్ వాదుల సమావేశం అనంతరం కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ విడిగా సమావేశమై రాష్ట్రపతి పాలనను తొలగించి రాష్ట్రంలో ప్రజాప్రభుత్వాన్ని పునరుద్ధరించవలసిందిగా కేంద్రాన్ని అడ్డిస్తూ తీర్మానం చేయగలదు.

ఇదిలావుండగా పరిశ్రమలశాఖ మాజీ మంత్రి శ్రీ జె. వెంగళరావు కాంగ్రెస్ అధ్యక్షుడు డా. శర్మనూ, రేపటియాంగమంత్రి శ్రీ దీక్షిత్‌నూ విడి విడిగా కలుసుకొని రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిపై తమ అభిప్రాయాలను వివరించారు. శ్రీ వెంగళరావు శ్రీ బ్రహ్మానందరెడ్డి నికూడా నిన్న కలుసుకున్నారు. ఇవాళ హైదరాబాదుకు బయలుదేరుతున్నారు.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రామరావుయ్య, పార్టీ మెంబరు శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్య నిన్న కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలిశారు. వారు నాయకత్వం సమస్యను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

కావలెను

బి.ఎస్.సి., బి.యిడి., (లెక్కలు, సైన్సు) ఉపాధ్యాయులు కావలెను. రిజిస్టర్ అయిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
వివరములకు నిజాకపి విద్యాసికేతన్ అమిగోల్వేపల్లి (పి. ఒ.) కృష్ణాజిల్లా.

కావలెను

వినిమాలంకరణకు నటన నర్తన గానము వాద్య సంగీతములందు ఆసక్తి గల యువతి యువకులు పరములకు. రు. 1 పోస్టలార్డరును తిరుగు అడ్రసుగల 9 × 4 కవరులో జతపరచి ఆర్ టైలర్, సిటి ఆర్టిస్ట్ సర్కిల్ బ్యూరో, పోస్ట్ బాక్స్ నెం. 1 తిరుపతి-17 31.10.73లోగ పంపండి.

ను - స్పార్టిస్*

తప్పకుండా అధిక పంటలను ఇస్తుంది

9

మైక్రో పోషక పదార్థములు మొక్క దట్టంగా, దిట్టంగా మేలైన పంటలు పొందుటకు వివిధ పెరుగుదలను అవసరం కాల మైక్రో పోషకపదార్థములు సక్రమంగా సమకూర్చి చేయడం చాలా ముఖ్యమైనదనే విషయం వ్యవసాయ పరిశోధనలు బుజువుపరిచినవి. 'ను-స్పార్టిస్' ఈ మైక్రో పోషకపదార్థములను ఇచ్చుటలో అద్వితీయమైనది అని మిక్కిలి తక్కువధరగలది అయినా మిక్కిలి పుష్టికరమైనది. ఇందులో రాగి, గంధకం, సున్నము, మాంగనీసు, బోరాన్, మెగ్నీషియం, ఇనుము, మెలిబ్డినం, మరియు తగరము సరియైన పాళ్లలో గలవు.

NU SPARTIN

మోతాదు: నాట్లుతరువాత 3 నుండి 4 వారములకు ఎకరా ఒకటికి 200 లీటర్ల నీటిలో 1.5 కేజీలను కలిపి చల్లవలెను. పంటయొక్క పరిపక్వంపై ఆధారంగా సమ విరామములో 2 నుండి 3 మార్లు తిరుగ చల్లండి.

ఉత్పత్తిదారులు :
స్వాతి ఇండస్ట్రీస్ ప్రై లి., బొంబాయి.
వ్యాపార వివరములకు :
ఫెర్టిలైజర్స్ & ఇన్‌పుట్స్ ప్రై. లి.,
ఇ—13, సౌత్ ఎక్స్‌టెన్షన్ (పార్ట్ I)
న్యూఢిల్లీ — 110049.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

తల్లికి వత్సల్య డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ

టెండరు నోటీసు నెం. 6|73—74

ఈ దిగువ సమర్పించిన పనికొరకు సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కుడి కాలువపై సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునందు 4—12—73 తేది సాయంత్రము గం. 4.00 వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము గం. 4.30 లకు వారిచేగాని వారి వర్కుషాప్ ఆఫీసర్ వారిచేగాని తెరువబడును.

క్రమ సం.	పని పేరు	ధరావతు డబ్బు	బ్యాంకు గ్యారంటీ ఇవ్వవలసిన డబ్బు	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు అర్హులైన రిజిస్టర్డు కాంట్రాక్టర్లు
		రు.	రు.	రు. పై.		
1	2	3	4	5	6	7
1.	నాగార్జున సాగర్ కుడి కాలువ కి. మీ. 116.655 నుండి కి. మీ. 118.667 (పై 73/5 + 587 నుండి పై 73/5 + 587) వరకు 52 మీటర్ల (170 అడుగుల) కి.మీ 117.380 నుండి 117.432 (పై 72/7 + 325 నుండి 72/7 + 495) వరకు పనులకు మిగిలిన కాలువ ప్రవహించు.	22400	14940	31-00	9 నెలలు	1 & 2వ తరగతులు

2. (ఎ) సీనియర్ ఇంజనీరు నాగార్జునసాగర్ కాలువపై పేరు రు. 50000 ఫిక్సెడ్ డిపాజిట్ కట్టిన కాంట్రాక్టర్లు పైన తెలుపబడిన ధరావతులో 2/3 వ వంతు (కాస్ట్ డిమాండు డ్రాఫ్ట్ రూపములో పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, లింగంగుంట్ల వారి పేరు ఏ షెడ్యూల్డ్ బ్యాంక్ లేక జాతీయంచేయబడిన బ్యాంకులో పైన సమా వర్తరావుపేటలందు చెల్లింపబడునట్లు టెండరులోపాటు చెల్లించవలెను. మరియు 4వ కాలమలో తెలుపబడిన డబ్బుకు ఏ షెడ్యూల్డ్ బ్యాంకు లేక జాతీయము చేయబడిన బ్యాంకులో పైన సమా వర్తరావుపేటలందు చెల్లింపబడునట్లు టెండరులోబాటు చెల్లించవలెను. బ్యాంకు గ్యారంటీ అవసరము లేదు.

పేర్కొన్న పని విలువనుండి 3½ శాతము తదుపరి సెక్యూరిటి డిపాజిట్‌గా బిల్లుల నుండి పట్టుకొనబడును.

(బి) చీఫ్ ఇంజనీరు నాగార్జునసాగర్ కాలువ పేరు రు. 50000 ఫిక్సెడ్ డిపాజిట్ కట్టిన కాంట్రాక్టర్లు పైన తెలుపబడిన ధరావతులో 2/3 వ వంతు (కాస్ట్ డిమాండు డ్రాఫ్ట్ రూపములో పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, లింగంగుంట్ల వారి పేరు ఏ షెడ్యూల్డ్ బ్యాంక్ లేక జాతీయంచేయబడిన బ్యాంకులో పైన సమా వర్తరావుపేటలందు చెల్లింపబడునట్లు టెండరులో చెల్లించవలెను. మరియు 4వ కాలములో తెలుపబడిన డబ్బుకు ఏ షెడ్యూల్డ్ బ్యాంకు లేక జాతీయము చేయబడిన బ్యాంకులో పైన సమా వర్తరావుపేటలందు చెల్లింపబడునట్లు టెండరులోబాటు చెల్లించవలెను. బ్యాంకు గ్యారంటీ అవసరము లేదు.

పేర్కొన్న పని విలువనుండి 3½ శాతము తదుపరి సెక్యూరిటి డిపాజిట్‌గా బిల్లుల నుండి పట్టుకొనబడును.

3. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తేది 20—11—73 లోపున యీ ఆఫీసు గాని, కెనాల్స్ డివిజన్ కాలెంపూడి గాని జీరులుగల వంపవలయును.

4. టెండరు ఫారములు తేది 26—11—73 నుండి 30—11—73 వరకు పై ఆఫీసులలో పని చేయు దినములలో ఉదయం గం. 10.30 వి. నుండి సాయంత్రం గం. 5.00 ల వరకు యివ్వబడును.

5. కాంట్రాక్టు ఫారము:— లంప్‌సమ్.

6. టెండరు ఫారముల ఖరీదును పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, లింగంగుంట్ల వారిపేర ఏ షెడ్యూల్డ్ బ్యాంక్ లేక జాతీయముచేయబడిన బ్యాంకులో పైన సమా వర్తరావుపేటలందు చెల్లింపబడునట్లు (కాస్ట్ డిమాండు డ్రాఫ్టుగ కాని పదవ (డ్రాఫ్టుగ టెండరు ఫారముల ధరఖాస్తుకు జతపర్చి పంపవలయును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

7. టెండరు షెడ్యూలు కొనదలచిన వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునందు ఆయా పనులకు ఎటువంటి చూపబడిన తరగతి రిజిస్టర్డు చేయించుకొన్న వారై యుండవలెను. వారి రిజిస్ట్రేషను నంబరులు పనులకు టెండరు ఫారముల ధరఖాస్తులో జత పర్చి పంపవలెను.

8. నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు, కాలెంపూడి వారు ఒక్క టెండరుగాని లేక మొత్తము టెండర్లు గాని నిరాకరించుటకు పూర్తి హక్కు కలిగి యున్నారు.

డి. శ్రీనివాసులు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కాలువ సర్కిలు.

కాలెంపూడి,
తేది 22—10—73

సానిక వనరులతో గ్రామీణ పరిశ్రమల స్థాపన ఆవశ్యకత: ప్రధాని ఉద్ఘాటన

కోజికోడ్, అక్టోబరు 28 : దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపరిచేందుకు స్థానికంగా లభ్యమయ్యే అన్ని వనరులను వినియోగించుకొనటం ద్వారా మరింతగా చిన్న, మధ్య తరహా, గ్రామీణ పరిశ్రమలు స్థాపించవలసిన అవసరకతను ప్రధాని శ్రీమతి గాంధి నిన్న ఇక్కడ పొక్కి చెప్పారు.

నిన్న సాయంత్రం ఇక్కడ గాంధి అభిమానులతో జరిగిన అభినందన సభలో ప్రసంగిస్తూ, పెద్ద ప్రాజెక్టులు, పరిశ్రమలు మన ఆర్థికరంగంలో చిన్న భాగం మాత్రమే నని ఆమె చెప్పారు. చిన్నపరిశ్రమల వలన అత్యధిక ప్రజలకు లాభం చేకూరుతుందని ఆమె అన్నారు.

దేశంలో పనులు చాలా పేదరికంలో ఉన్నా, మనం వనరులను పూర్తిగా వినియోగించుకోనటం లేదనే విషయం ఆమె గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ కార్యకలాపాలను వివిధ రంగాలలోకి విస్తరించాలని ఆమె కోరారు.

రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఎస్. వాంచూ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్, హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్ ఈ సభకు హాజరైనారు. ప్రారంభంలో కేరళ సర్వోదయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సి. మాధవన్ నాయర్ తన స్వాగతోపన్యాసంలో గ్రామీణ పరిశ్రమల స్థాపనక మరింతగా నిధులు మంజూరు చేయమని ప్రధానిని కోరారు.

'ఆర్థికాభివృద్ధికి అడ్డదారి లేదు'

ప్రజలు కలిసికట్టుగా పని చేయటం ద్వారా మాత్రమే దేశం ఆర్థిక స్వాతంత్ర్యం అనే లక్ష్యాన్ని చేరుకొనగలదని, దీనికి వేరే అడ్డదారులు లేవని శ్రీమతి గాంధి నిన్న ఇక్కడ చెప్పారు. శ్రీమతి గాంధి నిన్న ఈ పట్టణంలో అనేక సభల్లో పాల్గొన్నారు. దాదాపు ప్రతిచోట ఆమె ఆర్థిక స్వాంత్ర్యము గురించి, దేశాభివృద్ధి గురించి ప్రస్తావించారని, దేశం గత రెండు దశాబ్దాలలో సాధించిన ప్రగతిని చూసిన చేయవద్దని, లయితే సాధించిన దానితో తృప్తిపడి పూరుకొనరాదని చెప్పారు.

ప్రపంచంలో ఒకటో, రెండో తప్ప సంపన్న దేశాలతో సహా అన్నిదేశాలు గత కొద్ది సంవత్సరాలుగా ఆర్థిక పరిస్థితి క్షీణత వలన ఇబ్బందుల పడుతున్నాయని శ్రీమతి గాంధి చెప్పారు. కొన్ని దేశాలు ప్రగతి సాధించిన పద్ధతి గూడా ఇందుకు కారణమని ఆమె చెప్పారు.

కాథలిక్ కాలనీకి ప్రారంభోత్సవం

రోమన్ కాథలిక్ డియోసెస్ స్వర్ణోత్సవ సందర్భంగా నిర్మించబడిన ఒక కాలనీ శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం జరిపారు. ప్రజల ఇబ్బందులను తీర్చటానికి ప్రయత్నిస్తున్నందుకు ఆమె కాథలిక్ చర్చిని అభినందించారు. 50 గృహాలు గలిగిన ఈ కాలనీలోని సమాజ మందిరానికి ఇందిరా హాల్ అని పేరు పెట్టబడింది. దీని నిర్మాణానికి మొత్తం రు. 5 లక్షలు ఖర్చు అయింది.

కోజికోడ్ బిషప్ రివరండ్ ఎ. ఎం. పాట్రోని ఆ స్థానం అలంకరించి 25 ఏండ్లు నిండిన సందర్భంగా ఆయనను అభినందించేందుకు ఏర్పాటయిన బ్రహ్మాండమైన బహిరంగసభలో కూడా ఆమె ప్రసంగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు కృషి చేయటం కొంత కష్టమైన పని అని, అయితే ప్రజాస్వామ్యం అత్యుత్తమమైన వ్యవస్థ అనే తమ అభిప్రాయమని ఆమె చెప్పారు.

కేరళ రాష్ట్రానికి చెందిన ఉన్నత కాథలిక్ మతాధికారులలో ఆమె నిన్న సాయంత్రం 15 నిముషాల సేపు ఆంతరంగిక చర్చలు జరిపారు. ఈ సమావేశం రాజకీయ ప్రాముఖ్యత గురించి వెంటనే తెలియ రాలేదు గాని, గత సంవత్సరం ప్రైవేటు యాజమాన్య కళాశాల విషయంలో జరిగిన ఆందోళనలో కాంగ్రెస్ పాత్ర పై ఏర్పడిన నురభిప్రాయాలను తొలగించేందుకు ఇది ఉద్దేశింపబడిందని చెప్పుకున్నారు.

శ్రీమతి గాంధి నిన్న సాయంత్రం జె. డి. టి. ఇస్లాం అనాథ శరణాలయ వజ్రోత్సవాలను గూడా ప్రారంభించారు. దేశంలో మైనారిటీ వర్గాల వారికి అవకాశాలు కల్పించటంలో ఎట్టి వివక్షత చూపబడదని ఆమె ఈ సందర్భంలో ప్రకటించారు.

దేశంలో ప్రథమంగా ఏర్పాటయిన స్త్రీ పోలీసు స్టేషనుకు శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కొత్త ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, దేశంలో అన్నిరాష్ట్రాలు పోలీసుల గురించి వున్న దురభిప్రాయాలన్నీ మార్చు చేయ నానికి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగం

శ్రీమతి గాంధి కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సంయుక్తసమావేశంలో అంతకుపూర్వం ప్రసంగిస్తూ శాంతియుత పద్ధతులో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించటానికి అయ్యే మూల్యాన్ని చెల్లించటానికి కాంగ్రెసువారులు సిద్ధంగా వుండాలని, ప్రజలకు ఈ విషయాన్ని నచ్చచెప్పాలని చెప్పారు. రక్తపాత విప్లవం మనదేశానికి తగదని ఆమె చెప్పారు.

ప్రతిపక్షాలకు, కాంగ్రెస్ భయపడ వలసిన పనిలేదని, ఏదైనా ప్రమాదం వుంటే అది పార్టీలోనే వున్నదని ఆమె అన్నారు. కాంగ్రెస్ ఐక్యంగా లేకపోతే ఈ ప్రమాదం మరింతగా వుండగలదని ఆమె చెప్పారు. కాంగ్రెస్ బలంగా వుంటే దేశం మరింత త్వరితంగా పురోగమించే అవకాశం వుంటుందని ఆమె అభిప్రాయ పడ్డారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ గాని, యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. సి. వాకోగాని ప్రధాని పాల్గొన్న ఏ సభలకు హాజరవలేదు. కార్యకర్తల సభకు గూడా వారు గైరుహాజరైనారు. పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. పద్మరాజన్ నాయర్ ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ ఇద్దరు ప్రముఖుల గైరు హాజరుకు కారణమేమిటో చెప్పటానికి ఇక్కడ కాంగ్రెస్ ఎర్రాళు నిరాకరించారు.

దినఫలం

29—10—1973 సోమవారం

(శక సం. 1895 కార్తీకమాసం 7)

మేషం :— భూమి వ్యాపారాలో వికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. మీ ప్రయత్నాలకు అనుకోని ఆటంకాలు వస్తాయి.

వృషభం :— ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. ప్రయాణాలు ఫలిస్తాయి.

మిథునం :— కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సహనముతో కూడిన వ్యవహారాల బాగుంటాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

సింహం :— కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య :— వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సహనముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

తుల :— భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కట్టుకొంటారు.

వృశ్చికం :— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు.

ధనుస్సు :— కొన్ని వ్యవహారాల్లో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. ఆరోగ్యం బాగుండదు.

మకరం :— సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభించగలదు.

కుంభం :— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి.

మీనం :— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్

కరీంనగర్ జిల్లాలో తోళ్ల పరిశ్రమ అభివృద్ధి: పరిశోధనాసంస్థ నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 27: రాష్ట్రంలో తోళ్ల పరిశ్రమాభివృద్ధికి మద్రాసు, అడయారులోని కేంద్ర తోళ్ల పరిశోధనాసంస్థ కరీంనగర్ జిల్లాను ఎన్నుకొన్నది. ఈజిల్లాలో తోళ్లపరిశ్రమ అభివృద్ధికి గల అవకాశాలను గురించి సర్వే జరిపామని, పారిశ్రామికులకు తోళ్ళు పదును నేయడం విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేయగలమని అడయారు పరిశోధనా సంస్థకు చెందిన ముగ్గురు సభ్యుల బృందం నిన్నరాత్రి ఇక్కడ పత్రికలవారికి తెలియ జేశారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుండి ముడి సరుకును, మద్రాసు తదితర రాష్ట్రాలకు పదును చేయటానికి పంపుతున్నారని సానికంగానే ఈ పదుపాయం ఏర్పడితే తోళ్ల వస్తువులను లాభసాటిగా తయారు చేయ వచ్చునని, కరీంనగర్‌లోనే గాక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ పదునుకు తగిన అవకాశాలు వున్నవని వారు తెల్పారు.

నిన్ననే ఇక్కడికి వచ్చిన ఈ బృందంలో సాంకేతిక విషయాల అసిస్టెంట్ డైరెక్టరు డా. ఆర్. సెల్వరంగన్, శాస్త్రజ్ఞుడు డా. జి. బి. రావు, ఈ పరిశ్రమ ఆర్థిక నిపుణుడు శ్రీ కె. శేషగిరిరావు వున్నారు.

ఇక్కడ పారిశ్రామిక వాడలో వున్న ప్రభుత్వ నమూనా తోళ్ళ వస్తువుల తయారీ విభాగాన్ని వారు సందర్శించారు.

ఈ విభాగంలో సరుకుల నాణ్యతను మెచ్చుకుంటూ, ప్రభుత్వం తనకు కావలసిన వస్తువులకు ఈ విభాగానికే ఆర్డరు ఇస్తే, దాని అభివృద్ధికి తోడ్పడాలని ఈ బృందం పత్రికల వారితో చెప్పారు. ఈ విభాగం మేనేజరు శ్రీ వి. బి. వాసుదేవరావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలకు వస్తువులను తామే సప్లయి చేస్తున్నామని, ఇతర శాఖలు గూడా ఇదే విధంగా ముందుకు వస్తే తమ సంస్థకు మంచి భవిష్యత్తు వుండగలదని చెప్పారు.

తూనత్రవారం, ప్రోత్సాహంవుంటే తోళ్ళ పరిశ్రమలో ప్రైవేటు వ్యక్తులు మరింత పెట్టుబడి పెట్టగలరని అడయారు సంస్థ బృందంవారు అభిప్రాయ పడ్డారు.

వచ్చే జనవరి 31వ తేదీ నుండి తమ సంస్థ అడయారులో 'తోళ్ళ పరిశ్రమ వారం' నిర్వహించబోతున్నదని, ఈ సందర్భంగా తోళ్ళ పరిశ్రమదారుల 9వ మహాసభ జరుగుతుందని, తోళ్ళ పరిశ్రమ, తోళ్ళ పదునుల అభివృద్ధిపై చర్చ జరుపబడుతుందని వారు తెల్పారు.

మాడూరి సమస్య

డాక్టరు కొరత

(10 రూ.లు. బహుమతి పొందిన లేఖ)

మా వూరికి సబ్ పోస్టు ఆఫీసు, పోస్టు బాక్సు, బోరింగు పంపులు, అప్పర్ ప్రైమరీ స్కూలు మొ. సౌకర్యాలున్నప్పటికీ జబ్బుచేస్తే మందులిచ్చే డాక్టర్ లేడు.

వాగంటి మహేశ్వరరెడ్డి, నేమలకోట (పో) మార్కాపురం (తా) ప్రకాశం (జి)

దుర్వాసన

మా వూరి మరుగుదొడ్డి వూరికి మధ్యన వుంది. మందూ మాకూ చేసే దిక్కులేక పర్యవసానం భరించలేని దుర్వాసన, దోమలు విపరీతం. ఇక్కడ కలరా మామూలే.

కె. రామచంద్రారెడ్డి, ఇంటర్మీడియట్, కర్ర పాపాయ పల్లె, లింగాల (వ. ఆ) కడప జిల్లా.

ఇంటికప్పు కూలి తల్లీ కొడుకుల మృతి

హైదరాబాదు, అక్టోబరు 28: ప్రకాశం జిల్లాలోని మర్రిచేముల గ్రామంలో గత బుధవారం రాత్రి భారీ వర్షాలవల్ల ఒక ఇంటికప్పు కూలి, ఒక స్త్రీ, ఏడేండ్ల ఆమె కుమారుడు మృతి చెందారు.

పుల్లల చెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

మార్కాపురం పురపాలక సంఘము

టెండరు నోటీసు

1973—74 సం. నకు లూ దిగువ నుదహరించిన వస్తువుల సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 15—11—73 తేది సా. 4 గంటల వరకు పురపాలక సంఘ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరువారిచేగాని వారిచే అధికారం పొందినవారిచేగాని స్వీకరించబడును. అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదారుల సమక్షములో పరిశీలించబడును. టెండరు కండిషనులు మొత్తమునకు టెండరు ఫారము ఖరీదు రు. 1—00 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 15—11—73 తేదీ సాయంత్రము 2 గంటల వరకు ఆఫీసు పనివేళలు కాలమందు తెలిసికొనవచ్చును.

వ.నెం.	వివరములు	డిపాజిట్టు
1.	ప్రింటింగ్ మరియు బైండింగు	రు. 50
2.	క్లీనింగ్ పొడరు మరియు సున్నము	రు. 100

మునిసిపల్ కార్యాలయము, మార్కాపురం.
(సం.) కె. ఆంజనేయులు, కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రణాళికల శాఖ — ప్రాజెక్టు విభాగము

టెండరు నోటీసు నెం. 6/జి. వి. పి. నెం. 1/73-74

